# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ జనవరి 12 ఆదివారం 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 178

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





3లో

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి...

# రాష్ట్రానికి ఇంధన భద్రత

- పెట్టుబడులు, ఉద్యోగావకాశాల పెంపు లక్ష్యం
- సౌర, పవన విద్యుత్ ప్లాంట్లకు ప్రోత్సాహకాలు, రాయితీలు
- 2029-30 నాటికి 6 వేల విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు
- క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**వ్యవసాయ భూముల్లో ప్లాంటు ఏర్పాటు చేస్తే... వ్యవసాయేతర భూమి అని ఆటోమేటిక్‌గా ఆమోదం లభిస్తుంది. ల్యాండ్ సీలింగ్ చట్టం నుంచి ఈ ప్లాంట్ల భూములకు మినహాయింపు ఇస్తారు. ఒక మెగావాట్ ప్లాంటు ఏర్పాటుకు 4 ఎకరాల చొప్పున ఈ మినహాయింపు లభిస్తుంది. సోలార్, పవన విద్యుత్ ప్లాంట్లకు, పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ల కోసం కొనే భూముల రిజిస్ట్రేషన్‌కు వందశాతం స్టాంపుడ్యూటీ మినహాయింపు ఉంటుంది.**

హైదరాబాద్: రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించి ఉద్యోగావకాశాల పెంపు లక్ష్యంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని(విధానపత్రాన్ని) రూపొందించినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తెలంగాణకు ఇంధన భద్రత లభిస్తుందని పేర్కొంది. సౌర, పవన విద్యుత్ ప్లాంట్లకు ప్రోత్సాహకాలు, రాయితీలను ప్రకటించింది. వచ్చే పదేళ్ల పాటు ఈ విధానం అమల్లో ఉంటుందని, జెన్‌కో, పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(రెడ్కో)లు ఈ పాలసీని అమలుచేయాలని ఇంధనశాఖ శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ప్లాంట్ల రిజిస్ట్రేషన్, అనుమతులు, భూముల కేటాయింపు, టెండర్ల ఆహ్వానం, కేంద్రంతో సమన్వయం వంటి పనులన్నీ ఈ రెండు సంస్థలు నిర్వహించాలని పేర్కొంది. రాష్ట్ర విద్యుత్ సంస్థలు స్వయం సమృద్ధి సాధించాలనేది ఈపాలసీలో కీలకమని స్పష్టం చేసింది.

సౌర, పవన విద్యుత్ ప్లాంట్లతో పాటు ఇతర పునరుద్ధరణీయ ఇంధన వనరులను ప్రోత్సహిస్తారు.

బ్యాటరీలతో పాటు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఇంధన నిల్వ సదుపాయాల పెంపు.

వ్యర్థాల నుంచి విద్యుదుత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు. హైడ్రోజన్ ఉత్పత్తి ప్లాంట్లకు సౌరవిద్యుత్.ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు 872 ఉండగా 2029-30 నాటికి 6 వేలకు, 2034-35 నాటికి 12 వేలకు చేరాలనేది లక్ష్యం.సౌరవిద్యుత్‌ను డిస్కంలు కొనుగోలు చేయాలి. ఓపెన్ యాక్సెస్‌లో సౌరవిద్యుత్ విక్రయించడానికి లేదా క్యాప్టివ్ పేరుతో సొంత అవసరాలకు వినియోగానికి

ప్రత్యేకంగా ఆన్‌లైన్ పోర్టల్. ఎకరానికి

రూ.లక్ష చొప్పున నీటిపారుదల శాఖకు జురిజర్వాయర్లలో నీటిపై తేలియాడే సౌరఫలకాలతో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలవాలి. ప్రభుత్వ సంస్థలు కూడా వీటిని ఏర్పాటు చేయవచ్చు.



## కార్పొరేట్‌కు దీటుగా ఉస్మానియా ఆస్పత్రి

- నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన
- పలు నమూనాలు పరిశీలించిన సిఎం
- ఉస్మానియాపై అధికారులతో సమీక్ష
- కార్పొరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం



## ఆదివాసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి

- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అభివృద్ధికి వినయోగిస్తాం
- సాగర్ ఆదివాసీ సభలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

నల్లగొండ:ఆదివాసీల కోసం చట్టాలు చేసి వాటిని అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇక, చట్టాలను అమలు చేయించుకునే బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా అమలు చేసే బాధ్యత నాది అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టే.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు అవుతుంది.. ఎస్సీ, ఎస్టీ సబ్ నిధులను పకడ్బందీగా ఖర్చు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ లో ఆదివాసి ప్రజా ప్రతినిధుల సాధికారత శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఒక లక్ష రూపాయలు అదనంగా ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారుల్లో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే ఉంటారు..

ఒక్క రక్తం చుక్క బయటకు రాకుండా పేదల కోసం తెచ్చిన గొప్ప పథకం ఉపాధి హామీ పథకం.. పోసా చట్టన్ని, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ పకడ్బందీగా అమలు చేస్తామన్నారు.

## కొండపోచమ్మ సాగర్ వద్ద విషాదం

- హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు మునక
- సరదాగా వచ్చి డ్యామ్‌లో మునిగి మృతి
- విషయం తెలసి..తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు



2లో

## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

**భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి**

**కాంగ్రెస్ దాడిని ఖండించిన కెటిఆర్, హరీష్ రావు**



**భువనగిరి/హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారాస భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచెల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ భువనగిరిలోని భారాస కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారాస కార్యాలయంపై దాడి చేసి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఇదిలావుంటే యాదాద్రి భువనగిరి జిల్లా భారాస పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం

మిగతా 2లో



2లో

## వాతావరణంలో మార్పులు




2లో

## అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

లారీని ఢీకొట్టిన బస్సు...అక్కడికక్కడే ముగ్గురు మృతి



## ఎటు చూసినా జనం.. పండగ పయనం

రైళ్లు, బస్సులు, కార్లు పట్టనంతగా.. రహదారులు సరిపోనంతగా సంక్రాంతి ప్రయాణం కిక్కిరిసిపోయింది. పుట్టిన పల్లెతో అనుబంధాన్ని పదిలం చేసుకుంటూ.. కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకొనేందుకు ప్రయాణ కష్టాలను పంటిబిగువున భరిస్తూ పిల్లలు, పెద్దలతో కలిసి లక్షల కుటుంబాలు సొంత ఊళ్లకు పయనమయ్యాయి.కిటకిటలాడిన బస్టాండ్లు.. రైల్వే స్టేషన్లుపోటెత్తిన గోదారిలా.. వాహనాల ప్రవాహంవిజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్‌శనివారం సాయంత్రానికే 70 వేల వాహనాలు వెళ్లినట్లు అంచనా హైదరాబాద్

రైళ్లు, బస్సులు, కార్లు పట్టనంతగా.. రహదారులు సరిపోనంతగా సంక్రాంతి ప్రయాణం కిక్కిరిసిపోయింది. పుట్టిన పల్లెతో అనుబంధాన్ని పదిలం చేసుకుంటూ.. కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకొనేందుకు ప్రయాణ కష్టాలను పంటిబిగువున భరిస్తూ పిల్లలు, పెద్దలతో కలిసి లక్షల కుటుంబాలు సొంత ఊళ్లకు పయనమయ్యాయి. రెండో శనివారం, ఆదివారం, ఆ తర్వాత పండుగ.. ఇలా వరుస సెలవులు రావడంతో నగరవాసులు శనివారం భారీగా స్వగ్రామాలకు తరలివెళ్లారు. దీంతో రోజంతా హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి, ఉప్పల్- వరంగల్ జాతీయ రహదారిపై ఎటుచూసినా వాహనాలే కనిపించాయి. విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట ఔటర్ రింగురోడ్డు, అబ్దుల్లాపూర్‌మెట్, ఇనాంగూడ, శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. రద్దీకితోడు జాతీయ రహదారి విస్తరణ పనులతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. నగరం నుంచి శనివారం సాయంత్రం వరకూ దాదాపు 70 వేలకుపైగా వాహనాలు తరలివెళ్లినట్లు పోలీసులు అంచనా వేశారు.



2లో

## సొంతూళ్లకు పయనమవుతున్న నగరవాసులు

టోల్ ప్లాజా బారులుతీరుతున్న వాహనాలు



2లో

## మహాకుంభమేళా విశిష్టత వేరు

త్రివేణి సంగమంలో స్నానాలు పరమపవిత్రం

వేగుచుక్క

# త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

**హైదరాబాద్:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు.



కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు.

డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. యితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.

## సొంతూళ్లకు పయనమవుతున్న నగరవాసులు

**టోల్ ప్లాజా బారులుతీరుతున్న వాహనాలు**

హైదరాబాద్: సంక్రాంతి పండుగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు నగరవాసులు పయనమవుతున్నారు. దీంతో ప్రధాన రహదారులైన విజయవాడ, గుంటూరు వైపు వెళ్లే రహదారులు వాహనాలకు కిక్కిరిసిపోయాయి. హైదరాబాద్ – విజయవాడ రహదారిపై ట్రాఫిక్‌ను పోలీసులు నియంత్రిస్తున్నారు. ఈ మార్గంలో ఉన్న పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. ఫాస్ట్ ట్యాగ్ స్కానింగ్ ఆలస్యంగా అవుతుండటంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. 12 టోల్ బూత్‌ల ద్వారా ఆంధ్రప్రదేశ్ వైపునకు వాహనాలను పంపిస్తున్నారు. అయితే హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు ప్రతి సెకన్‌కు 4 వాహనాలు వెళ్తున్నాయి. అంటే పంతంగి టోల్ ప్లాజా వద్ద గంటకు 900 వాహనాల్ ఏపీకి వెళు న్నట్లు అధికారులు తెలిపారు. ఇక హైవేపై ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. వాహనాలను ఒక క్రమపద్ధతిలో ముందుకు పోనిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే ట్రాఫిక్‌ను క్లియర్ చేసే విధంగా అక్కడక్కడ భారీ క్రేన్లను అందుబాటులో ఉంచారు.

## మహాకుంభమేళా విశిష్టత వేరు

**త్రివేణి సంగమంలో స్నానాలు పరమపవిత్రం**

ప్రయాగరాజ్: మహాకుంభ మేళా..12 సంవత్సరాలకోసారి వచ్చే హిందువుల మహా సమ్మేళనం. ఇది ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్, హరిద్వార్, నాసిక్, ఉజ్జయినలలో మహాకుంభ మేళా నిర్వహిస్తారు.. జనవరి 13 సంక్రాంతి రోజు ప్రారంభమై ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహాకుంభ మేళాకు దేశ విదేశాల నుంచి 40 కోట్ల హిందువులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ హిందూ మహా సమ్మేళనానికి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు..గంగా, యమునా , సరస్వతి నదుల సంగమం అయిన త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు చేస్తారు. 2025 మహాకుంభమేళా 20258 మహా కుంభమేళా అన్ని కుంభమేళాలలో అత్యంత పవిత్రమైనది. ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. ప్రత్యేకమైన ఖగోళ పరిణామాలు జరిగే గొప్ప కార్యక్రమంగా భావిస్తున్నరు. దాదాపు 400 మిలియన్ల మంది సందర్శకులు, హిందువులు వస్తారని తెలుస్తోంది. ఇది సాధారణ కుంభమేళా కంటే చాలా ఎక్కువ. 2025 మహాకుంభమేళా లాంటిది తిరిగి 2169 వరకు జరగదు. ఈకుంభ మేళాలో పాల్గొని భక్తులకు మంచి అనుభూతిని కలిగిస్తుందని మేళా నిర్వాహకులు చెబుతున్నారు.జ్యోతిష్య శాస్త్ర కారకాలు, ముఖ్యంగా గురు గ్రహం, సూర్యుని స్థానాలు ఈ పవిత్రమైన పండుగ సమయాన్ని నిర్ణయిస్తాయని చెబుతున్నారు. ఈ మహా కుంభమేళా సమయంలో స్నానం చేయడం వల్ల పాపాలు తొలగిపోయి మోక్షం లభిస్తుందని భక్తులు నమ్ముతారు. జనవరి 13 పౌష్ పూర్ణిమతో ప్రారంభమై ఫిబ్రవరి 26 మహా శివరాత్రితో ముగుస్తుంది. మహా కుంభమేళా ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించ బడుతుంది.ఇది అత్యంత పవిత్రమైనది. పూర్ణ కుంభమేళా: నాలుగు ప్రదేశాలలో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. అర్ధ కుంభమేళా ప్రయాగ్‌రాజ్ ,హరిద్వార్‌లలో ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. మాఘ మేళా: మాఘ మాసంలో (జనవరి--ఫిబ్రవరి) ప్రయాగ్‌రాజ్‌లో సంవత్సరానికోసారి జరుగుతుంది.

## వాతావరణంలో మార్పులు

**మరోమారు తుఫాన్ పరిస్థితులు**

విశాఖపట్టణం: సంక్రాంతి ముందు వాతావరణం మబ్బుగా ఉంటుంది. చలికూడా తీవ్రంగానే ఉంటుంది. అయితే రాబోయే కొద్ది రోజుల్లో.. అంటే సంక్రాంతి పండుగ తర్వాత తుఫాన్ ఏర్పడే అవకాశం ఉందని కేరళ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. కేరళ వాతావరణ శాఖ రిలీజ్ వెదర్ రిపోర్టులో ఈ మేరకు వివరించింది. ఈ నెలాఖరులో బంగాళాఖాతంలో, హిందూ మహా సముద్రంలో తుఫాన్ ఏర్పడే సూచనలు ఉన్నాయని.. అందుకే వాతావరణంలో విపరీతమైన మార్పులు అని వెల్లడించింది. ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో కొన్ని రోజులుగా వేడి వాతావరణం ఉందని.. సంక్రాంతి పండక్కి చలిగాలులు వీస్తాయని వెల్లడించింది. బంగాళాఖాతం, హిందూమహా సముద్రం నుంచి భూ వాతావరణంలోకి గాలులు పెరిగాయని.. ఈ ప్రభావంతోనే చలి తీవ్రత విపరీతంగా పెరుగుతుందని కేరళ వెదర్ రిపోర్ట్ వెల్లడించింది.

కేరళ వాతావరణ శాఖ నివేదికల ప్రకారం.. బంగాళాఖాతం, హిందూ మహాసముద్రంలో రానున్న వారం రోజుల్లో అల్పపీడనం ఏర్పడ నుందని.. ఇది బలపడి వాయుగుండంగా మారనుందని తెలిపింది. ఈ అల్ప పీడన ప్రభావంతో జనవరి 12, 13 తేదీలలో కేరళలో ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుండటంతో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, వేటకు వెళ్లొద్దని సూచించింది. కేరళ,– కర్ణాటక, లక్షద్వీప్ తీరాల్లో చేపల వేటకు ఎలాంటి అంతరాయం ఉండదని కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి బంగాళాఖాతం దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలో గంటకు 35 నుండి 45 కి.మీ వేగంతో కూడిన బలమైన గాలులు వీస్తాయని.. దీని ప్రభావంతో కేరళ, తమిళనాడులో అక్కడకక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది వెదర్ డిపా÷–టం÷–మెంట్. అలాగే, 11, 12వ తేదీన దక్షిణ తమిళనాడు తీరం, గల్ఫ్ ఆఫ్ మన్నార్‌లోని కన్యాకుమారి ప్రాంతంలో గంటకు 35 నుండి 45 కిమీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్ప పీడనం సంక్రాంతి పండుగ లోపు బలపడి వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని.. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వాయుగుండం తీవ్రమై తుఫాన్ గా మారే అవకాశం ఉందని కేరళ వాతావరణ శాణ అంచనా వేసింది.

## అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

**లారీని ఢీకొట్టిన బస్సు...అక్కడికక్కడే ముగ్గురు మృతి**

**మహబూబ్‌నగర్:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భూరెడ్డిపల్లి వద్ద జరిగిన ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు.




హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రోడ్డుపై వేగంగా వెళ్తున్న కారు టైర్ బరస్ట్ కావడంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. అప్రమత్తమైన లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. ఆ వెనకాల వస్తున్న బస్సు లారీని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది.

# కొండపోచమ్మ సాగర్ వద్ద విషాదం

**సిద్దిపేట:** సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మార్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం కొండపోచమ్మ సాగర్‌కు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారంతా స్నేహితులు కావడంతో సంక్రాంతి పండుగకు సెలవులు వచ్చేయడంతో ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేయాలని




భావించారు. అందుకు వారు సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌కు బయలుదేరారు. అక్కడా బాగా ఎంజాయ్ చేసేందుకు ఏడుగురు యువకులు తమ తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరారు. కానీ అదే వారికి చివరి చూపు అవుతుందని తల్లిదండ్రులు భావించలేదు. సరదాగా గడపడానికి వెళ్లిన వారి వెనకే మృత్యువు ఉందని గ్రహించలేకపోయారు. అనుకున్న విధంగా డ్యాం దగ్గరు చేరుకున్న ఆ ఏడుగురు యువకులు.. ఈత కొట్టాలని భావించారు. అంతా కలిసి డ్యాంలోకి దిగారు.. ఇంతలో ఏం జరిగిందో తెలియదు ఒకరి ఒకరి తర్వాత డ్యాంలో పడి గల్లంతయ్యారు. వీరు మునిగిపోతున్నట్లు గుర్తించిన గత ఈతగాళ్లు వెంటనే రంగంలోకి దిగారు. కానీ అప్పటికే జరగాల్సి నష్టం జరిగిపోయింది. ముందుగా యువకులు గల్లంతయ్యారన్న విషయం తెలిసిన వెంటనే వారి కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం ఏడుగురు యువకుడు డ్యాంలో పడిపోగా.. వారిలో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. మిగిలిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. వారి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు గజ ఈతగాళ్లు.వీరి మృతి విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సరదాగా వెళ్లిన తమ బిడ్డలు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రుల శోకం వర్ణణాతీతం. యువకుల మృతి వార్త తెలిసి ముషీరాబాద్‌లోనూ విషాదఛాయలు అలముకున్నాయి.

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు



వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని ఆక్షేపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న భారాస కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారాస కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలతో పాటు వారి వెనకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 'ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాడులు చేసే సంస్కృతిని ఎక్కువైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడి చేస్తే, ఆ పార్టీ నాయకులు భౌతికదాడులకు పాల్పడుతున్నారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ ప్రజాపాలన?' అని హరీశ్ రావు ప్రశ్నించారు.

# ఢిల్లీలో ముక్కోణపు సిరీస్..!

**ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి**

**ఆప్ ప్రతిష్టకు సవాల్ కానున్న ఎన్నికలు**

**వరుసగా మూడోసారి విజయంతో హ్యాట్రిక్‌పై కన్ను**

**ప్రతిష్టగా తీసుకుని పోరాడుతున్న బిజెపి**

న్యూఢిల్లీ:దేశరాజధానికి అసెంబ్లీగా ఉన్న ఢిల్లీ ఎన్నికలపై పట్టుకోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. ఇప్పటి వరకు రెండు ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన ఆప్ మరోమారు గెలుపు ద్వారా హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ సహా అనేకమంది నేతలు అవినీతి కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లడంతో ఆప్ ప్రతిష్ట కొంత మసకబారింది. మరోవైపు ఆప్‌కు చెందిన పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలో ఆప్‌కు గతంలో ఉన్న ఛరిష్మా కనబడడం లేదు. అందువల్ల బిజెపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరిలో జరిగే ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదన్నది ఆసక్తిగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రధానంగా ఢిల్లీ ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది.. ఎందుకంటే దేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీలో ఏ పార్టీలో అధికారంలోకి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. అయితే ఢిల్లీలో ఎవరు గెలుస్తారో అటుంచితో అసలు ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు మొదలయ్యాయి.. మొదటిసారిగా ఎవరు అధికారంలోకి వస్తారు అనే విషయాలపై ఒక్కసారి వెనుక్కు వెళదాం.. ఢిల్లీ లెజిస్టేటీవ్ అసెంబ్లీ మొదటిసారిగా మార్చి 7 1952న పార్ట్ సీ కింద ఏర్పాటైంది. దీనిని హెూంమంత్రి కట్టూ ప్రారంభించారు. అసెంబ్లీలో అప్పుడు 48 మంది సభ్యులు ఉన్నారు. ఢిల్లీ ప్రధాన కమిషనర్‌కు సలహాదారు పాత్రలో మంత్రుల మండలి ఉంది. అయినప్పటికీ చట్టాలు చేసే అధికారాలు కూడా దీనికి ఉన్నాయి. మొదటి మంత్రి మండలికి చౌదరి బ్రహ్మప్రకాష్ నాయకత్వం వహించారు. ఆయన ఢిల్లీకి మొదటి ముఖ్యమంత్రి కూడా. అయితే 1953 రాష్ట్రాల పునర్వవస్థీకరణ కమిషన్, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా రాజ్యాంగ సవరణకు దారితీసింది. ఇది నవంబర్ 1 1956 నుంచి ఆమలులోకి వచ్చింది. దీని అర్థం ఢిల్లీ ఇకపై పార్ట్ సీ రాష్ట్రం కాకుండా యూనియన్‌గా మార్చబడింది. భారత రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలనలో పాలించబడింది. దీంతో అప్పటి వరకు ఉన్న శాసన సభ, మంత్రి మండలి కూడా ఒక్కసారిగా రద్దయ్యాయి. తదనంతరం ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1957 అమల్లోకి వచ్చింది. అలాగే 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ 56 మంది ఎన్నికై, ఐదుగురు నామినేట్ చేయబడిన సభ్యులుతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అధిపతిగా నియమించారు. అయితే కౌన్సిలుకు శాసన అధికారాలు మాత్రం లేకుండాపోయాయి. ఇలా 1990 వరకు కొనసాగుతూ వచ్చింది. మళ్లీ 1993 సంవత్సరంలో ఢిల్లీ 70 శాసన సభా శాసన సభ ఏర్పాటైంది. అయితే 1993 నుంచి 2008 జరిగిన నాలుగుసార్ల ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పునిచ్చారు. ఒకసారి బీజేపీకి ఇస్తే, మిగిలిన మూడుసార్లు కాంగ్రెస్సుకు ఇచ్చారు. మొట్టమొదటిసారిగా 2013లో జరిగిన ఎన్నికల్లో హంగు వచ్చింది. ఇందులో బీజేకీ 32 సీట్లు వచ్చి అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటికి పార్టీ స్థాపించి ఒక ఏడాది మాత్రమే అయిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి 28 స్థానాలను కైవశం చేసుకుంది. కేవలం 8 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ ఆప్ పార్టీకి మద్దతు ఇవ్వటంతో ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అవినీతి నిరోధక ఎజెండాపై అదికారాన్ని జేజిక్కించుకున్న ఆప్ పార్టీ అవినీతిని దర్యాప్తు చేయటానికి స్వతంత్ర సంస్థను రూపొందించటానికి జన్‌లోక్‌పాల్ బిల్లును ఆమోదించటానికి ముందుకొచ్చింది. కానీ దాని పదవీకాలం రెండు నెలలలోపే ఉండటంతో ఆప్ జాతీయ కన్వీనర్, మొదటిసారి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లోక్‌పాల్ బిల్లును ఆమోదించడంలో విఫలమయ్యారు. దీంతో ఆయన రాజీనామా చేయడంతో మళ్లీ రాష్ట్రపతి పాలనలోకి వెళ్లింది. అయితే 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలు వచ్చాయి. ఆప్ పార్టీ అఖండ విజయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీలో సీట్లలో 67 సీట్లు మరియు అత్యదికంగా 54.34 ఓట్ల శాతం సాధించింది. బీజేపీ మూడు స్థానాలు రాగా కాంగ్రెస్ ఖాతా తెరవకుండాపోయింది. అధికారంలోకి వచ్చిన ఆప్‌పార్టీ మహిళలకు ఉచిత నీరు, విద్యుత్, ప్రజా రవాణా సహా అనేక సంక్షేమ పథకాలు అమలుతో ఆప్ పార్టీ 2020 మరోసారి భారీ మెజార్టీ విజయం సాధించింది. అయితే 2025 కంటే కొంచెం తక్కువగా 62 సీట్లు మాత్రమే వచ్చి 53.57 శాతం ఓట్ల శాతానికి సాధించింది. బీజేపీకి 8 స్థానాలు రాగా ఓట్లు శాతం 38.51 శాతానికి పెంచుకుంది. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కూడా ఖాతా తెరవకుండాపోయింది. అయితే 2025 ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది వీడని చిక్కుముడిగా మిగిలిపోయింది. ఎందుకుంటే ఇప్పుడు 2024 గత రెండేళ్లుగా ఆప్‌పార్టీకి అవినీతి మరకలు అంటుకొని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు హెూమంత్రి కూడా జైలు ఊసలు లెక్కించారు.

# గ్రీన్‌కో ప్రాజెక్టుతో తీరనున్న విద్యుత్ సమస్య

**కర్నూలు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రీన్ కో ప్రాజెక్టు కోసం రూ.30 వేల కోట్లు పెట్టుబడులు పెట్టారని, ఇంకా పెడుతూనే ఉన్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. భారతదేశంలో ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టారని పవన్ వెల్లడించారు. కర్నూలులో ఏర్పాటు చేసిన గ్రోన్ కో ప్రాజెక్టు ద్వారా 10 వేల మందికి ప్రత్యక్షంగా, 40 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ రంగం తర్వాత గ్రీన్ ఎనర్జి మీద ఫోకస్ చేస్తున్నారని, అందుకే వ్యవసాయానికి పనికిరాని భూముల్లో ఇలాంటి అద్భుతమైన ప్రాజెక్టు చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి చెప్పారు. శనివారం కర్నూలు జిల్లాలోని గ్రీన్ కో ప్రాజెక్టును పవన్ కల్యాణ్ సందర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కర్నూలు జిల్లాలో పర్యటించారు. పిన్నాపురం వద్ద ఏర్పాటైన అతిపెద్ద గ్రీన్‌కో సోలార్ పార్క్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్‌ను ఏరియల్ వ్యూ ద్వారా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టుకు సంబంధించి 45 హెక్టార్ల భూమి రెవెన్యూ, అటవీశాఖల మధ్య వివాదంలో ఉందని, దాన్ని పరిష్కరించేందుకే తాను వచ్చినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఆఫీసులో కూర్చుని చూడటం వేరని, ఫీల్డ్‌కి వచ్చి నేరుగా చూడటం వేరని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే తానే స్వయంగా గ్రీనో కో ప్రాజెక్టు చూసేందుకు వచ్చినట్లు పవన్ చెప్పుకొచ్చారు. గాలి, నీరు, సౌర కాంతితో విద్యుత్ తయారు చేయడంలో ప్రపంచంలోనే ఇది మొదటి అతిపెద్ద ప్రాజెక్టని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇదో గొప్ప పర్యాటక ప్రాంతం అవుతుందని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ కో ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.12 వేల కోట్లు ఖర్చు చేశామని, ఇంకా రూ.10 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఏపీలో మూడో వంతు విద్యుత్ అవసరాలను ఈ ప్రాజెక్టు తీర్చగలదని ఆయన చెప్పారు. ప్రాజెక్టు విషయంలో ఏ వివాదం ఉన్నా.. కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ప్రభుత్వ భూములు అధికంగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. అటవీ భూములు ఎంతమేర అన్యాక్రాంతం అయ్యాయనే దానిపై త్వరలో డ్రైవ్ పెడతామని ఉపముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఎన్ని ఎకరాల భూములు ఆక్రమణలకు గురయ్యాయి, అలాగే ఇంకా ఎంతమేర మిగిలి ఉన్నాయనే విషయాలను డ్రైవ్ ద్వారా పరిశీలిస్తామని చెప్పారు. ఆ తర్వాత తానే నేరుగా ఫీల్డ్‌లోకి దిగనున్నట్లు పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని సంస్థ కొనుగోలు చేసింది. అందుకు నెల్లూరులో రూ. 36 కోట్ల విలువైన భూమిని సంస్థ ప్రభుత్వానికి ఇచ్చింది. ఫారెస్టు, రెవెన్యూ మధ్య 45 హెక్టార్ల భూమి వివాదంలో ఉంది. 11.49 ఎకరాలు రైతుల నుంచి గ్రీన్‌కో కంపెనీ తీసుకుంది. గ్రీన్‌కో కంపెనీకి అంతర్జాతీయంగా మంచి పేరుంది. దేశంలో రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడి పెడుతోంది. మన

రాష్ట్రంలో రూ.35వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మొత్తం 2,800 ఎకరాల్లో నిర్మిస్తోన్న ప్రాజెక్టు ఇది. ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదు. ఈ భూమిపై రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం వచ్చింది. వివాదం పరిష్కరించాలని కేంద్రానికి విన్నవించాం అని అన్నారు. ఇంత భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది. సీఎస్ఆర్ కింద పలు కార్యక్రమాలు చేయాలని కోరుతున్నా. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేలా చూడాలి. 50వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గ్రీన్ కో కంపెనీకి ధన్యవాదాలు' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

## రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం

ఎగుమతులు జరుగుతాయని చెప్పారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్సెడ్ గ్యాస్ తయారీకి 500కేంద్రాలు పెడుతోందని వివరించారు. ఒక్కో కేంద్రం రూ.130కోట్ల పెట్టుబడి పెడుతున్నారని చెప్పారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుందని తెలిపారు. ఈ గడ్డి పెంచటానికి ఎకరాకు రూ.30వేల కౌలు రైతులకు రిలయన్స్ చెల్లిస్తుందన్నారు. ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుందని చెప్పారు. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు మోడల్‌ను కుప్పంకి తెచ్చిందన్నారు. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుంది. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు మోడల్‌ని కుప్పంకి తెచ్చింది. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుంది. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాల ఏర్పాటు ఉచితంగా పెడుతున్నాం. మిగిలిన వారికి కూడా సౌర ఫలకాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ రాయితీ పోను మిగిలిన ఫలకాలను రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చే వరకూ కొంత మొత్తం విద్యుత్ వెనక్కి తీసుకుంటాం. ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చాక యూనిట్ మొత్తం ఇంటి యజమానికి అప్పగిస్తాం. కుప్పంలో కొంతమందికి మానసిక ఎదుగుదల సమస్యలు, వినికిడి, మాటలు రాని సమస్యలు ఉన్నాయి. పిల్లల్లో సృజనాత్మకత పెంచటానికి యాప్‌ల సాయంతో శిక్షణ ఇస్తున్నారు.

వేగుచుక్క

# వడ్డె ఓబన్న ధైర్య సాహసాలు గొప్పవి.

- జయంతి వేడుకల్లో వక్తలు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 11**





: స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు గొప్పవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని స్మరిస్తూ, అధికారికంగా జయంతిని నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, ఆయా సంఘాల ప్రతినిధులు దండి వెంకట్, పి.వెంకటేష్, నగేష్, శంకర్, బుస్స ఆంజనేయులు, ఎం.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు.

## - అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జనవరి11 :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ శనివారం జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ .12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి(ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయి సందర్శన జరిపి భూమి వ్యవసాయానికి యోగ్యమైనదా? కాదా? అన్నది నిర్ధారించాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, అలాగే గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రెవెన్యూ అధికారులతో కమిటీలను నియమించుకుని విలేజ్ మ్యాప్, గూగుల్ మ్యాప్ ఆధారంగా వ్యవసాయ యోగ్యమైన భూములను నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 20వ తేదీ లోపు క్షేత్రస్థాయి సందర్శన ప్రక్రియను పూర్తి చేయాలని గడువు విధించారు. 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభ ఆమోదం పొందిన మీదట సంబంధిత పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలన్నారు.
సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ కూలీ కుటుంబాలు ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల గుర్తింపులో ఎంపీడీవోలు, ఏపీవోలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేసే విషయంలోనూ క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ఎక్కడ కూడా డూప్లికేట్, డబుల్ రేషన్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. విమర్శలకు ఆస్కారం లేకుండా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను, గ్రామ సభలను
నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి సందర్భంగా సేకరించిన వివరాలను, గ్రామ సభలో చేసిన తీర్మానాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. గ్రామసభల నిర్వహణకు కనీసం రెండు రోజుల ముందే సంబంధిత గ్రామాలు, వార్డుల ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలియజేయాలని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులకు తావు లేకుండా గ్రామసభలు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎదుగుదలకు కృషి చేయాలి.







**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 11:**

**పార్టీ నూతన మండల అధ్యక్షులకు ఎంపీ అరవింద్ పిలుపు.**

**సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు దన్ పాల్, రాకేష్ రెడ్డి.**

బీజేపీ ఎదుగుదలకు కృషి చేయాలని ఎంపీ అరవింద్ పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన వివిధ మండలాల అధ్యక్షులు శనివారం హైదారాబాద్ లో ఎంపీ అరవింద్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్త, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆయా మండలాల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ మండల అధ్యక్షులు మాట్లాడుతూ, తమ పైన నమ్మకంతో పార్టీ అదినాయకత్వం అప్పగించిన బాధ్యతలు నిష్పక్షపాతంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఇందూర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగురావేయడమే తమ లక్ష్యంగా పని చేస్తామని తెలియజేసారు. ఈ అవకాశం కల్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణకి ప్రతేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైల్వే సిబ్బందికి టిబి పరీక్షలు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి11:**




కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో హౌస్ కీపింగ్ సిబ్బందికి ప్రయాణికులకు శనివారం టిబి స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైల్వే వైద్యాధికారిణి డాక్టర్ దీప మాట్లాడుతూ, ప్రయాణికులు టిబి వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ ఒక్కరు టిబి వ్యాధి పట్ల అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. అనంతరం టిబి లక్షణాలు ఉన్నవారికి తెమడ నమూనాలు మరియు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా టిబి మరియు హె.చ్.ఐ.వి. కోఆర్డినేటర్ రవిగౌడ్, రైల్వే హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రేమ్, పి పి టి సి కౌన్సిలర్ రాధ, ల్యాబ్ టెక్నీషియన్ రవి, ఐ సి టి సి కౌన్సిలర్ రవి, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

# భోగి మంటలు అంటుకొని విద్యార్థినికి గాయాలు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 11:**




నగరంలోని వర్ని చౌరస్తా సమీపంలో గల సెయింట్ జేవియర్స్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదవశాత్తు ఓ చిన్నారి కాళ్లకు భోగి మంటలు అంటుకొని తీవ్ర గాయాలయ్యాయి. పాఠశాలలో రెండో తరగతి అభ్యసిస్తున్న కోమలి అనే చిన్నారి భోగి మంటల చుట్టూ తిరుగుతుండగా ఘటన చోటు చేసుకుంది.
మంటల కోసం పెట్రోల్ పోయడంతో మంటలు ఎక్కువగా చెలరేగాయి. ఘటన విషయాన్ని తెలుసుకున్న ఐదో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# ఎందుకంత కడుపు మంట..



జనగామ జిల్లాలో జర్నలిస్టు, గిరిజన బిడ్డ రాజ్ కుమార్‌ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి పనితీరుపై ప్రజల అభిప్రాయాలను యధా తథంగా తన యూట్యూబ్ ఛానల్‌లో ప్రసారం చేస్తే ఎందుకంత కడుపు మంట అని ప్రశ్నించారు. జనగామ జిల్లాలో జర్నలిస్టు, గిరిజన బిడ్డ రాజ్ కుమార్‌ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి పనితీరుపై ప్రజల అభిప్రాయాలను యధాతథంగా తన యూట్యూబ్ ఛానల్‌లో ప్రసారం చేస్తే ఎందుకంత కడుపు మంట అని ప్రశ్నించారు. మీ దుర్మార్గ పాలనపై అన్ని వర్గాల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నది వాస్తవం కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. దీన్ని యూట్యూబ్, ఇతర సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తారా అని నిలదీశారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకలైన జర్నలిస్టులను కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేయడం ఇందిరమ్మ రాజ్యంలో నిత్యకృత్యం కావడం శోచనీయమని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీడియోలు చేస్తున్నారని సోషల్ మీడియాలో పోస్ట్ పెడుతున్నారని గురువారం రాత్రి 11 గంటల సమయంలో జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ని వర్ధన్నపేట ఏఎస్ఐ రాజు పోలీస్ స్టేషన్‌కి పిలిపించారు. రాత్రి 11:30 గంటల సమయంలో రాజకుమార్‌ని కస్టడీలోకి తీసుకుంటున్నామని, వీడియోలు తీయనియకుండా, మాట్లాడినీయకుండా కారులో ఎక్కించుకొని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ నుండి జాఫర్ గాడ్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అక్కడి నుండి పాలకుర్తికి తీసుకెళ్తామని చెప్పిన పోలీసులు.. ఇప్పటివరకు ఏ పోలీస్ స్టేషన్లో కూడా రాజకుమార్ ఆచూకీ లేని పరిస్థితి ఉందని ఆర్జీటీవీ సిబ్బంది పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి...



యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు దాడికి దిగారు. పోలీసుల సమక్షంలోనే ఎన్ఎస్‌యూఐ నాయకులు దాడులకు పాల్పడినప్పటికీ.. వాళ్లు చోద్యం చూస్తూ ఉండటం గమనార్హం. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు దాడికి దిగారు. పోలీసుల సమక్షంలోనే ఎన్ఎస్‌యూఐ నాయకులు దాడులకు పాల్పడినప్పటికీ.. వాళ్లు చోద్యం చూస్తూ ఉండటం గమనార్హం. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూ నాయకులు గుంపుగా వచ్చి పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై సైతం దాడికి యత్నించారు.

కాంగ్రెస్ కార్యకర్తల దాడిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. రేవంత్ చేతగాని పాలనపై విమర్శలను తట్టుకోలేకనే కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడ్డారని తెలిపింది. పాలన చేతగాక, మీ అసమర్థతపై ప్రశ్నిస్తే దాడులకు తెగబడతారా అని మండిపడింది.

# హోటల్ రూమ్‌కు వెళ్లిన ప్రేమికులు..

ఇద్దరిదీ ఒకే ఊరు. గత కొంత కాలంగా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు. పెళ్లి కూడా చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అయితే.. వీళ్ల ప్రేమ వ్యవహారం ఇద్దరి ఇళ్లలో తెలిసిపోయేసరికి.. అది కాస్త రచ్చబండకెక్కింది. ఇరు కుటుంబాలను పిలిచి ఊరి పెద్దలు పంచాయతీ పెట్టారు. పంచాయతీలోనే.. ఆ కుటుంబాలు ఈ ప్రేమజంట పెళ్లికి ఒప్పుకోలేదు. ఇక.. తమ కుటుంబాలు తమ ప్రేమను ఎప్పటికీ ఒప్పుకోవని నిర్ణయించుకుని.. కీలక నిర్ణయం తీసుకుంది ఆ ప్రేమజంట.

కట్ చేస్తే.. ఇంట్లో కాలేజికని చెప్పి బయటకు వెళ్లిన ఆ అమ్మాయిని తీసుకుని, ఆ అబ్బాయి సరాసరి హోటల్ రూమ్‌కు తీసుకెళ్లాడు. వెళ్తూ వెళ్తూ తమతో పాటు మంగళసూత్రం, పసుపుకుం కుమ కూడా తీసుకెళ్లారు. ఇంకేముంది.. తమ ప్రేమే సాక్ష్యంగా హోటల్ గదిలోనే ఇద్దరూ వారి మనసులో సాక్ష్యంగా పెళ్లి చేసుకున్నారు. రోజంతా గదిలోనే ఆ క్షణాలను ఆనందంగా గడిపారు. ఒక రోజు కోసం తీసుకున్న గది సమయం ముగిసినా ఇంకా ఆ ప్రేమజంట బయటికి రాకపోవటంతో.. హోటల్ సిబ్బంది తలుపులు కొట్టారు. ఎంతపిలిచినా తలుపులు తీయకపోవటం తో.. కిటికిలో నుంచి లోపలికి చూశారు. దీంతో.. ఆ హోటల్ సిబ్బంది గుండెలు జారిపోయినంత పనైంది. ఇద్దరూ ఒకే తాడుతో ఫ్యాన్‌కు ఉరేసుకుని విగతజీవులుగా వేలాడుతూ కనిపించారు. ఈ ఘటన.. సింగూరు ప్రాజెక్టు దగ్గరున్న హరిత రిసార్ట్ హోటల్‌లో జరిగింది. సంగారెడ్డి జిల్లాలోని నిజాంపేట్ మండల్ కేంద్రానికి చెందిన కరిపే ఉదయ్ కుమార్ (26) తన కుటుంబానికి చెందిన మిర్చి వ్యాపారం చేస్తున్నాడు. మూడు నెలల క్రితమే తన తండ్రి మరణించగా.. ఆ వ్యాపారం తానే చూసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇక.. అదే గ్రామానికి చెందిన మంగలి మౌనిక (19).. నారాయణఖేడ్‌లో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. వీళ్లిద్దరూ గత కొంతకాలంగా ఒకరినొకరు ప్రాణంగా ప్రేమించుకుంటున్నారు. కాగా.. వీళ్ల ప్రేమ విషయం ఇంట్లో తెలియగా.. వారి కుటుంబా లు ప్రేమ వివాహానికి ఎంత మాత్రం ఒప్పుకోలేదు. పంచాయతీ పెట్టి ఊరి పెద్దలు చెప్పి చూసినా ఉపయోగం లేకపోయింది. గురువారం (జనవరి 09న) రోజు ఈ ప్రేమ పక్షులు ఇంటి నుంచి ఎగిరిపోయాయి. కనీసం ఫోన్‌లో కూడా ఎవరికీ అందుబాటులో లేరు. కాలేజీకి అని చెప్పి వెళ్లిన అమ్మాయి.. ఒక రోజు గడిచినా రాలేదు..

అటు చెప్పపెట్టకుండా ఎటో వెళ్లిపోయిన అబ్బాయి కూడా కుటుంబసభ్యు లకు అందుబాటులో లేడు. దీంతో.. ఇరు కుటుంబాలు నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌లో వేరు వేరుగా మిస్సింగ్ కంప్లైంట్స్ ఇచ్చారు.

# గొర్రెపాటి మాధవరావు జీవితం ఆదర్శం.

**మానవ హక్కుల వేదిక తెలుగు రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు ఎస్.వి. కృష్ణ.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 11**





: గొర్రెపాటి మాధవరావు జీవితం అందరికీ ఆదర్శం కావాలని తెలుగు రాష్ట్రాల మానవ హక్కుల వేదిక సమన్వయ కమిటీ సభ్యులు ఎస్. వి కృష్ణ అన్నారు. గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్లి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో ట్రస్ట్ సభ్యులు ఆకుల పాపయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన వి ఎస్ కృష్ణ మాట్లాడుతూ, మాధవరావు తన జీవిత కాలం అంత పీడిత ప్రజల హక్కుల కోసం ఆలోచించేవాడని, ఎన్కౌంటర్ బాధితు లకు కోర్టు ద్వారా నష్టపరిహారం ఇప్పించినటువంటి చరిత్ర గొర్రెపాటి మాధవరావుది అని అన్నారు. తన తుది శ్వాస వరకు తన రచనాలతో ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాల వైపు నడిపించారని గుర్తు చేశారు. రాజ్యం పట్ల, చట్టం పట్ల, సమాజ మార్పు పట్ల స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి అన్నారు. నిరంతరం తన రచనల ద్వారా ఉపన్యాసాల ద్వారా ప్రజలను చైతన్య పరచాడని గుర్తు చేశారు. మానవ హక్కులకు రక్షణ కవచంగా నిలబడ్డారని అన్నారు. ప్రతి సమస్యను హక్కుల కోణంలో ఆలోచించేవాడని తెలిపారు. ప్రజాస్వామీకవాదుల పై రాజ్యం మోపిన అనేక తప్పుడు కేసులను న్యాయపోరాటం చేసి గెలిచి ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ, పెట్టుబడిదారి వర్గం, భూస్వామ్య వర్గ దోపిడీకి వ్యతిరేకంగా, అణిచివేత అసమానతలపై సామాజిక మార్పు కోసం నిరంతరం మాధవ రావు కృషి చేశారని అన్నారు. ప్రతి మనిషికి హక్కులు ఉన్నాయని, ఆ హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ హక్కుల నాయకుడిగా అందరికీ సుపరిచితంగా ఉన్నాడని తెలిపారు. వామపక్ష పార్టీలలో అవినీతిని ఎత్తి చూపారని, ప్రజలకు వామపక్షాల పార్టీలు జవాబు దారిగా ఉండాలనే వారని అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యహింస పై తనదైన ప్రత్యేకమైన శైలి లో చట్టం ద్వారా ఉద్యమించాలన్నారు. %జూూా, చీ=జ% , కార్మిక వ్యతిరేక చట్టాలు, రైతాంగ వ్యతిరేక చట్టాలపై మంచి అవగాహన కలిగించిన వ్యక్తి అన్నారు. భారత రాజ్యాంగం ను పూర్తిగా అవసోపాన పట్టిన గొప్ప మేథావి గొర్రెపాటి మాధవరావు అని కొనియాడారు.
అనంతరం మన హక్కుల వేదిక ఉమ్మడి పూర్వ మాజీ రాష్ట్ర అధ్యక్షులు జీవన్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండి ప్రగతిశీల ఆలోచనలు కలిగి వ్యక్తి మాధవ రావు అన్నారు. తను తుది శ్వాస వదిలే వరకు అనేక పుస్తకాలను అవసోపణ పట్టిన వ్యక్తి అని, ప్రతి విషయాన్ని తనదైన శైలి లో తన రచనల ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చేవాడని నిరంతర జ్ఞాన అన్వేషియని, ఆయన ఇల్లే ఒక గ్రంథాలయమని అన్నారు. రాష్ట్ర హక్కుల ఉద్యమంలో మాధవ రావు కీలక పాత్ర పోషించాడని, హక్కుల సంస్థకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన రచనలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో
జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ట్రస్ట్ సభ్యులు, మానవ హక్కుల వేదిక నాయకులు, కుటుంబ సభ్యులు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు, వామపక్షాల నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ డీఎన్ఏలోనే విద్వేషం.

**రాజకీయంగా ఎదుర్కోలేక దాడులు**
**రాహుల్ గాంధీ వల్లించే మొహబ్బత్ కి దుకాన్ బూటకం**
**కాంగ్రెస్ ది విద్వేషం, హింసను ప్రేరేపించే దుకాణం**
**కాంగ్రెస్ యువజన విభాగం గూండాల విభాగంగా మారింది**
**కాంగ్రెస్ విష సంస్కృతికి ఇదొక నిదర్శనం**
**కాంగ్రెస్ గూండాలను తక్షణమే అరెస్టు చేయాలి**
**యాదాద్రి - భువనగిరి బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై దాడిని ఖండించిన ఎమ్మెల్సీ కవిత**

**వేగుచుక్క న్యూస్,హైదరాబాద్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏ లోనే ద్వేషం, హింస, విధ్వంసం ఉందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ప్రోద్భలంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారని విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు ఇలాంటి హింసాత్మక చర్యలకు పాల్పడడం దుర్మార్గమని స్పష్టం చేశారు. భౌతిక దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరని తేల్చిచెప్పారు. ఈ దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. రాహుల్ గాంధీ వల్లించే మొహబ్బత్ కి దుకాన్ ఒక బూటకమని తేటతెల్లమైందని, అది విద్వేషం, హింసను ప్రేరేపించే దుకాణమని ధ్వజమెత్తారు. ఇలాంటి హింసా రాజకీయాలను తెలంగాణ తిరస్కరిస్తుందని, హింసకు, విధ్వంసకర చర్యలకు తెలంగాణలో తావు లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తన యువజన విభాగాన్ని గూండాల విభాగంగా తీర్చిదిద్దుతోందని మండిపడ్డారు.
యాదాద్రి భువనగిరిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై ఎన్ఎస్యూఐ, యువజన కాంగ్రెస్ జరిపిన దాడి వారి అసలు రంగును బట్టబయలు చేసిందని, కాంగ్రెస్ విష సంస్కృతికి ఇదొక నిదర్శనమని చెప్పారు. ఇలాంటి సిగ్గుమాలిన
కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెబుతారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,
నాయకుల జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలి.

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, జనవరి 11:**

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు క్షేత్ర పరిశీలన, జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా కార్యక్రమం క్రింద ఈ నెల 15 నాటికి సన్నాహక ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. గుట్టలు, రోడ్లు, నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములన పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర పర్యటన చేసి డేటా సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీలు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసిన డేటా ను సిద్ధం చేయాలనీ తెలిపారు. ఆధార్ నెంబర్ మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారు, గతంలో రేషన్ కార్డుల కొరకై దరఖాస్తు చేసుకున్న వారి డేటా ను సిద్ధం చేయాలనీ తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని తెలిపారు. తుది నిర్ణయం గ్రామ, వార్డు సభలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే రేపటి లోగా పూర్తి చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఎంపీడీఓ లు, మున్సిపల్ కమీషనర్ లు 5% సూపర్ చెక్ చేయాలని అన్నారు. ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇళ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 26 నుంచైనా కొత్త రేషన్‌కార్డులు ఇస్తారా.. ఇవ్వరా..

కొత్తరేషన్‌కార్డుల కోసం 10 లక్షల దరఖా స్తులు, కార్డుల్లో మార్పుల కోసం 11.33 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ప్రజాపాలన దరఖాస్తులకు ముందు రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు చాలామంది ఉన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీపై ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు చాలా రోజులుగా ప్రకటనలు చేస్తూ వస్తున్నారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభా కర్ ఇటీవల హుస్నాబాద్‌లో ప్రకటించారు. తాజా గా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఇదే ప్రకటన చేశారు. దీంతో



ఈసారైనా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. కానీ మంత్రి చెప్పిన సమయం సమీపిస్తున్నా కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన మార్గదర్శకాలు, సర్వేలు కానీ ఇప్పటి వరకు మొదలు కాలేదు. సర్కారు విధివిధానాలు, కొత్త రేషన్‌కార్డుల జారీపై స్పష్టమైన ప్రకటన జారీ చేయక పోవడంతో వీరంతా అయోమయానికి గురవుతున్నారు.
ఈ కమిటీలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చైర్మన్‌గా ఉండగా.. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. విధివిధానాలు రూపొందిస్తామంటూ కమిటీ పలుసార్లు భేటీ కూడా అయ్యింది. కానీ ప్రభుత్వానికి ఇప్పటికీ నివేదిక ఇవ్వలేదు. ఈ కమిటీ నివేదిక ఇచ్చేదెప్పుడు..? కొత్త కార్డులు జారీ చేసేదెప్పుడు అని ప్రజల్లో ప్రశ్నలు వినిపిస్తు న్నాయి. దీనికితోడు జనవరి 26నుంచి ఇస్తారని కొందరు, మార్చి తరువాతనే ఇస్తారని మరికొందరు మంత్రులు ప్రకటనలు ఇస్తుండడం, రేషన్‌కార్డుల జారీ ప్రక్రియకు కనీసం అంకురార్పణ చేయకపోవడంతో చాలామంది నిరాశకు గురవుతున్నారు. దీంతో రేషన్‌కార్డుల పంపిణీపై నీలినీడలు అలుముకుంటున్నాయి.

## పండుగకు ముందే పంపిణీ..

తెలంగాణ ప్రజలకు సంక్రాంతి పండుగకు భారీ కానుక ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. అయితే.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ.. జనవరి 26వ తేదీ నుంచి ప్రారంభమవుతుండగా.. సంక్రాంతి పండుగకు మాత్రం నిరుపేదలకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేయనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సంక్రాంతికి ముందే ప్రజలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తామని పండుగకు భారీ శుభవార్త చెప్పారు.

తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ సంక్రాంతి కానుకగా రైతుభరోసా ఇస్తుందని అంతా ఊహించారు. కానీ.. రైతుభరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ.. ఈ మూడు హామీలను జనవరి 26 నుంచి అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో.. రాష్ట్ర ప్రజలు కాస్త నిరాశకు లోనయ్యారు. ఈ క్రమంలో.. తెలంగాణవాసులకు మరో గుడ్ న్యూస్ వినిపించారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. సంక్రాంతి కానుకగా.. ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేయనున్నట్టు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తామని శ్రీనివాస్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.

డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేని వారు ఎవరో రెచ్చగొడితే వాళ్ల మాటలు విని అభద్రతకు లోనూ కావొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మరో 4 హామీలు నెరవేరుస్తామని పేర్కొన్నారు. రైతుబంధు ఇవ్వలేదని, ఇండ్లు ఇవ్వలేదంటూ కేసీఆర్ టీం దుష్ప్రచారం చేస్తుంటుం దని.. వారి అసత్య ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపుల్లో ప్రత్యర్థులు రెచ్చగొట్టే చర్యలకు మీరు బలికావొద్దని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో ఇల్లు కట్టి వదిలేసిన అన్ని ఇండ్లని పూర్తి చేసి ప్రజలకి అందిస్తామని హామీ ఇచ్చారు. మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 ఇస్తున్నామని తెలిపారు. గ్రామ కమిటీలో అర్హులైన వారికి ఇల్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

ఈ క్రమంలోనే.. రైతు భరోసా అమలుపై కూడా క్లారిటీ ఇచ్చారు. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతుబంధు అందిస్తామని.. కానీ.. రియల్
ఎస్టేట్ భూములకి మాత్రం ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం చెల్లించదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుభరోసా విషయంలో ఎవరు అభద్రతకు లోను కావొద్దని.. అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు. మరోవైపు.. కేటీఆర్ కేసుపై కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఏ ఒక్కరి మీద కక్షపూరితంగా చర్యలు చేపట్టడం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కారు రేసింగ్‌లో చట్టం తన పని తాను చేసుకుని పోతుందన్నారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు..





ప్రతీ ఆదివారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి హాజరు కావాలన్న నిబంధనను తీసేసింది. అదే సమయంలో విదేశాలకు వెళ్లేందుకు కూడా అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు అనుమతిని ఇచ్చింది.
పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఏకంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్ కావడం.. చంచల్‌గూడ జైలుకు తరలించడం.. ఆ వెంటనే బెయిల్ లభించడంతో మరుసటి రోజు ఉదయం బయటికి వచ్చారు. అయితే ఈ మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ నాంపల్లి కోర్టు కొన్ని షరతులు కూడా విధించింది. ప్రతీ ఆదివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి హాజరు కావాలని పేర్కొంది. అంతేకాకుండా ప్రస్తుత సమయంలో తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు విదేశాలకు వెళ్లకూడదు అంటూ అల్లు అర్జున్‌కు ఆదేశాలు జారీ చేసింది. బెయిల్ కండీషన్లను ఎట్టి పరిస్థితుల్లో ఉల్లంఘించకూడదని పేర్కొంది.

అయితే తాజాగా ఈ సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు భారీ ఉపశమనం కల్పించింది. ప్రతీ ఆదివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లే నిబంధనను ఎత్తివేసింది. భద్రతా కారణాల దృష్ట్యా అల్లు అర్జున్ దాఖలు చేసుకున్న విజ్ఞప్తికి అంగీకరించిన నాంపల్లి కోర్టు.. ప్రతీ ఆదివారం పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదని పేర్కొంది. అదే సమయంలో విదేశాలకు కూడా వెళ్లేందుకు అల్లు అర్జున్ నాంపల్లి కోర్టు అనుమతి ఇచ్చింది.

ఇక ఈ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను ఇటీవల అల్లు అర్జున్ పరామర్శించారు. తెలంగాణ ఫిలిమ్ డెవలప్‌మెంట్ ఛైర్మన్, దిల్‌రాజుతో కలిసి ఆస్పత్రికి చేరుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి.. అతడికి అందిస్తున్న చికిత్స వివరాలను అల్లు అర్జున్ అడిగి తెలుసుకున్నారు. అల్లు అర్జున్ రాక నేపథ్యంలో కిమ్స్ ఆస్పత్రి వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన కేసులో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేయగా.. ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసే వరకు 2 నెలల పాటు ప్రతీ ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు చిక్కడపల్లి పోలీసుల ఎదుట హాజరు కావాలని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే గత ఆదివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన అల్లు అర్జున్ సంతకం చేసి వెళ్లారు. అప్పుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు ఫ్యాన్స్ భారీగా ఎగబడటంతో వారిని కంట్రోల్ చేయడం పోలీసులకు కొంత ఇబ్బందికరంగా మారింది. ఈ నిబంధన నుంచి మినహాయిం పును ఇచ్చిన నాంపల్లి కోర్టు.. కేసు విషయంలో పోలీసుల విచారణకు సహకరించాలని సూచించింది.

పుష్ప2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 5వ తేదీన రాత్రి సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ కారణం అంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూ రు చేసింది. ఆ సమయంలో రూ.50 వేలతో రెండు పూచీకత్తులు కోర్టుకు సమర్పించాలని సూచించింది. ఈ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణించగా.. ఆమె కుమారుడు శ్రీతేజ ఇప్పటికీ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధిత కుటుంబానికి పుష్ప 2 చిత్ర యూనిట్ రూ. 2 కోట్లు ప్రకటించింది.